జనవరి మాసం లో ఉద్యాన పంటలలో చేయవలసిన పనులు

మామిడి: మామిడిలో బోరాస్ లోపం ఉన్న తోటల్లో పూత బాగా వచ్చినా ఫలదీకరణ సరిగా జరగకపోవడం వల్ల పిందే కట్టడం సరిగా ఉండదు. బోరాస్ లోపాన్ని సవరించి, పిందేకట్టు పెంచటానికి పూమొగ్గలు బయటకు రాక ముందు బోరాక్స్ పొడి 2 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లేదా ట్రైడిమార్ఫ్ లేదా క్యాలక్సిస్ 1 గ్రా. లేదా హెక్సాకొనజోల్ 2 మీ. లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మామిడి పై బూడిద తెగులు

చీనీ నిమ్మ: పూత పిందే రాలకుండా ప్లానోఫిక్స్ (1మీ. లీ. /4. 5 లీటర్ల నీటికి)లేదా 10- పి. పి. ఏం. 2, 4 - డి మందును (1 గ్రా. ఒక లీటరు నీటికి) కలిపి పూత, పిందే గోళీ సైజులో ఉన్నప్పుడు పిచికారి చేయాలి.

చీనీ నిమ్మ

నిమ్మలో సూక్ష్మ పోషక లోపాలు

బోరాస్:

లక్షణాలు

అకులు వడలిపోవడం, ఆకులపై నీరు తడిసిన మచ్చలు, ఆకులు రాలిపోవడం, పొదలు వంకరగా కనిపించడం మరియు వంకరగా మారడం. చిగుళ్ల మచ్చలు మరియు గడ్డలతో కూడిన చిన్నపండ్లు ఉండటం.

నియంత్రణ చర్యలు : అకులు పై బోరాక్స్ @ 0. 5% పిచ్చికరి చేయటం.

బోరాస్ లోపం

రాగి:

లక్షణాలు

ఆకుల ఎదుగుదల తగ్గడం మరియు ముదురు ఆకుపచ్చ రంగు లోకి మారటం, కొత్త ఆకులు ముడుచుకోవడం మరియు గుబురుగా పెరగడం వంటివి వాటి లోప లక్షణాలు.

నియంత్రణ చర్యలు : పక్షం రోజుల వ్యవధిలో 0.5% CuSO4 ఆకులపై పిచ్చికారి చేయాలి.

రాగి లోపం

ఇనుము

ఆకు పరిమాణం తగ్గుతుంది . తరువాత ఆకులు లేతగా లేదా తెల్లగా మారి రాలిపోతాయి. పాత ఆకులు ఆకుపచ్చగానే ఉంటాయి మరియు , పండ్లు ముతక లేత రంగులో ఉంటాయి.

నియంత్రణ చర్యలు : FeSO4 @ 0.5% పక్షం రోజుల వ్యవధిలో రెండుసార్లు ఆకులపై పిచ్చికారి చేయాలి.

ఇనుము లోపం

జింక్: లక్షణాలు -

ఆకు పై క్రమరహిత మరియు తెల్లటి మచ్చలు, ఆకులు చిన్నవి గానే ఉంటాయి. కొమ్మలు తీవ్రంగా ఎండిపోతాయి. పైన ఉన్న కొమ్మలు చిన్నగా నిటారుగా ఉండే ఆకులను కలిగి ఉంటాయి. పండ్లు చిన్నగా మరియు పల్చని తోలు కల్గి ఉంటాయి.

నియంత్రణ చర్యలు :పక్షం రోజుల వ్యవధిలో 1% సున్నంతో 2% ZnSO4ని ఆకులపై పిచ్చికారి చేయాలి.

జింక్ లోపం

దానిమ్మ : దానిమ్మ పంటను ఆశించే బ్యాక్టీరియా మచ్చ తెగులు నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ + 0.5 గ్రా. స్ట్రెప్టోసైక్లిస్ లీటరు నీటికి కలిపి పిచికారిచేయాలి. బ్యాక్టీరియా తెగులు, కాయతొలుచు పురుగులు ఆశించిన కాయలను తొలగించి కాల్చేయాలి.	 బ్యాక్టీరియా తెగులు
అరటి : దుంపకుళ్ళు తెగులు ఆశిస్తే తోటలకు నీటిని సరిపడా ఇవ్వాలి. తెగులు సోకిన మొక్కలను దుంపలతో సహా తీసేసి తోట బయట చిన్న ముక్కలుగా చేసి ఒక దగ్గర పోగువేసి కాల్చేయాలి. మొక్కల మొదళ్ళ దగ్గర మట్టి బాగా తడిచేలా బ్లీచింగ్ పొడి (25 గ్రా. ఒక లీటరు నీటికి) కలిపిన నీటితో తడపాలి. పశువుల ఎరువులో వృద్ధి చేసిన సుడోమోనాస్ ను మొక్కల మొదళ్ళ దగ్గర వేస్తే కుళ్ళుతెగులు ఉధృతి చాలా వరకు తగ్గుతుంది.	 దుంపకుళ్ళు తెగులు
సపోటా : సపోటా తోటలకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. ఆకులపై తెల్లని మధ్య భాగం, గులాబి లేదా ఎరుపు రంగు అంచులతో ఉండే చిన్న వలయాకారపు మచ్చలు ఉంటే ఆకుమచ్చ తెగులుగా గుర్తించాలి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ చొప్పున కలిపి పిచికారి చేయాలి.	 సపోటా

బొప్పాయి: జనవరి మాసం లో కాండం కుళ్ళు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున నివారణకు మొక్క మొదలు దగ్గర నీరు నిల్వకుండా చూడాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడూ లీటరు నీటికి 2 గ్రా. డైతేస్ ఎం. 45 కలిపిన మందు ద్రావణాన్ని కాండాన్ని పూర్తిగా తడుపుతూ పాదుల్లో పోయాలి. సూక్ష్మదాతు లోప నివారణకు 5 గ్రా. జింక్ సల్ఫేట్ +1 గ్రా. బోరాక్స్ కలిపి పిచికారి చేయాలి.	కాండంకుళ్ళు
టమాటా, వంగ, మిరప: వేసవి కాలంలో కూరగాయల పంటలు గురించి నారును ఎత్తు మడులపై పెంచాలి. విత్తే ముందు కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్+4 గ్రా. ట్రైకోడెర్మా విరిడి పట్టించి విత్తనశుద్ధి చేయాలి.	టమాటాలో విత్తనశుద్ధి
చామగడ్డ: పక్వానికి వచ్చిన పంటను తవ్వి ఆరబెట్టి మార్కెట్ కు తరలించాలి. విత్తిన దుంపలు తవ్విన తర్వాత కనీసం నెల రోజులు నిద్రావస్థఉంటుంది. ఆ సమయంలో అవి కుళ్లి పోకుండా ఉండటానికి, తవ్విన 4-5 రోజుల తర్వాత దుంపల పై కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. + స్ట్రెప్టోమైసిస్ సల్ఫేట్ 1 గ్రా. చొప్పున 10 లీటరు నీటిలో కలిపి దుంపల పై పూర్తిగా తడిచేలా పిచికారి చేసి నీడలో ఆరబెట్టాలి. తర్వాత దుంపలను గాలి, వెలుతురుండే పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి.	పక్వానికి వచ్చిన చామగడ్డ

ఉల్లి: వేసవి పంట కోసం ఉల్లి నారును పెంచుకోవాలి. నారుమడికి నేలను దున్ని 4 మీ. పొడవు, 1మీ. వెడల్పు, 15సెం. మీ. ఎత్తు గల పది మళ్లు తయారు చేయాలి. కాప్టాస్ లేదా థైరమ్ 3 గ్రా. లేదా ట్రైకోడెర్మా విరిడి 4 గ్రా. చొప్పున కిలో విత్తనానికి పట్టించి విత్తనశుద్ధి చేసి విత్తాలి.	ట్రైకోడెర్మాతో విత్తనశుద్ధి
మునగ: మునగలో విత్తనాలు నాటిన 5 నెలలకు పూత ప్రారంభమవుతుంది. పూత దశలో కాయతొలుచు ఈగ ఆశించి పిందే దశలో కాయలోకి ప్రవేశించి లోపలి పదార్థాన్ని తిని నాశనం చేస్తుంది. దీంతో కాయలు వంకర తిరుగుతాయి. నివారణకు లీటరు నీటికి పూత దశలో ఫాసలోన్ 2 మి. లీ. , పిందే దశలో డైక్లోర్ వాస్ 1మి. లీ. చొప్పున కలిపి పిచికారి చేయాలి. అవసరమైతే 25 రోజులకు మరోసారి పిచికారి చేయాలి.	మునగ
గులాబీ: బూడిద తెగులు నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడిని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. **మల్లె:** జనవరి రెండో వారం లోపు కొమ్మల కత్తిరింపు, ఆకు దూయటం పూర్తి చేయాలి. నవంబరులో కత్తిరింపులు చేసిన తోటలో చిగుళ్లపై సూక్ష్మపోషకాలైన జింక్ సల్ఫేట్ 2.5 గ్రా. + మెగ్నీషియం సల్ఫేట్ 5 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పైపాటుగా పిచికారి చేయాలి.	బూడిద తెగులు

బంతి: వేసవి బంతి పంట సాగుకు జనవరి మొదటి వారం లో నారు పోసి ఆఖరి వారంలో పొలంలో నాటాలి. **చాందిని, గైలార్డియా (జర్మన్స్):** పూల సాగుకు నారు పోయాలి.	 బంతి నారు
పామ్ ఆయిల్: నీటి వసతి వున్నచో క్రొత్త మొక్కలు నాటుకోవచ్చు. పెద్ద చెట్టుకు ప్రతి రోజు ఒక పామ్ కి 160 లీటర్ల చొప్పున సాగు నీరు అందించాలి. కలుపు నాశినిలైన గ్లైఫోసేట్ /పారక్వాట్ 2.5 మీ. లీ. ఒక లీటరు నీటికి కలిపి పామ్ బేసిన్లో పోయాలి. పెద్ద చెట్ల ఎదుగుదల కొరకు ఎకరానికి 5 కి.గ్రా. యూరియా, 3 కి.గ్రా. డిఏపి మరియు 5 కి.గ్రా. M.O.P తో ఫెస్టిగేషన్ చేపట్టాలి. చిన్నవయస్సుతోటల్లో, మూడు సంవత్సరాల వరకు ఆబ్లేషన్ పరికరంతో ఆబ్లేషన్ చేయాలి. పామ్ బేసిన్లలో, ఎండిన ఆకులు, మగపుష్ప గుచ్చాలు మరియు ఖాళీ పండ్ల గుత్తుల తో మల్చ్ చేయాలి. కాపుకు వచ్చిన తోటల్లో అల్యూమినియం పోల్ తో జత చేయబడిన కొడవలి తో ఆయిల్ గెలలు కోయాలి.	 ఎండు ఆకులతో మల్చ్
పసుపు: ముందుగా విత్తిన స్వల్పకాలిక రకాల దుంపలను తీసి, శుభ్రపరిచి, వండి మార్కెట్ కు తరలించాలి. లీటరు నీటికి 5 మి. లీ. మలాథియాస్ కలిపిన ద్రావణం లో ముంచి విత్తిన కొమ్ములను శుద్ధి చేసి, ఆరబెట్టి నిల్వ చేస్తే పొలుసు పురుగుల సమస్య తగ్గుతుంది.	 పసుపు దుంపలను తీసి, శుభ్రపరచటం

మిరప: సిఫారసు చేసిన ఎరువులు వేసి, అవసరాన్ని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టి, అంతర కృషి చేసి, నీటి తడులివ్వాలి.

మిరపలో పూతను ఆశించే రకం తామర పురుగులు (Thrips parvispinus)-పెద్ద పురుగులు ప్రధానంగా పువ్వులు మరియు ఆకుల అడుగు భాగంలో గుంపులుగా ఆశిస్థాయి. లార్వా ఆకుల దిగువ నుండి రసాన్ని పీలుస్తుంది. పూత అధికంగా రాలి తద్వారా కాయ ఉత్పత్తి తగ్గుతుంది. ఇతర తామర పురుగుల జాతులకు భిన్నంగా ఈ పురుగు ఈశాన్య రుతుపవనాల వల్ల కలిగే వర్షపాత సమయంలో అధికంగా ఆశిస్తుంది.

పురుగు తీవ్రత పర్యవేక్షణ మరియు సామూహిక నివారణ కొరకు, నీలి జిగురు అట్టలను ఎకరాకు 40-50 చొప్పున పంటకు ఎత్తులో ఏర్పాటు చేయవలేను.

పురుగు యొక్క సహజ శత్రువుల సంరక్షణ నిమిత్తం, రసాయనిక పురుగు మందు లను సాధ్యమైనంత వరకు పిచికారీ చేయకుండా, బదులుగా మొక్క ఆధారిత పురుగుమందులైన NSKE @ 5% లేదా వేప నూనె 3% @ 2 ml/L, కానుగ నూనె@3ml/L, వావిలి సారం @ 50-80 ml/L మొదలైనవి, లేదా *Beauveria bassiana@* 4 gm (or)ml/L, *Pseudomonas fluorescence* @20g లీటర్ నీటికి లేదా *Bacillus albus* @20g లీటర్ నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచే విదంగా పిచికారి చేయాలి.

చివరి అస్త్రంగా తగిన క్రిమిసంహారకాలను అవసరం మేరకు పిచికారి చేయవలెను. (ఎసిఫేట్ 1.5 లేకఇథియాస్ 2.0

మిరపలో తామర పురుగులు

ml లేక స్పినోసాడ్ 3 గ్రా.) ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.	
దనియాలు: కాన్పి బట్టి 80-110 రోజుల్లో పంట కోయాలి. నూర్చిన దనియాలను వారం రోజుల పాటు నీడలో ఆరనిచ్చి గాలి, వెలుతురుండే గిడ్డంగుల్లో నిల్వ చేయాలి.	 దనియాలు
అల్లం: పంట సేకరణ తర్వాత శొంఠి తయారీ కోసం సేకరించినన అల్లాన్ని ముందుగా శుభ్రంగా కడిగి ఒక రాత్రంతా నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు చిన్న వెదురు బద్దలతో పైన తోలును గీకి శుభ్రమైన వెదురు చాపలపై లేదా పాలిథిస్ కవరు పై లేదా నేలపై 7-9 రోజుల పాటు ఎండబెట్టాలి. అపుడప్పుడు తిరగ వేయాలి.	 శొంఠి
మెంతి: మెంతిలో రకాన్ని బట్టి 80-110 రోజుల్లో పంట కోయాలి. తేమ శాతం 8 వచ్చే వరకు ఎండనిచ్చి, పొడి గోదాముల్లో నిల్వ చేయాలి.	 మెంతిలో పంట కోత